శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## జగన్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 14, ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వటం ఖాయమని నెల్లూరు ఎంపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం 30వ డివిజన్ వైఎస్సార్ నగర్‌లో కోటి రూపాయల నిధులతో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు సమాన ప్రాతిపదికన పరుగులు తీస్తున్నాయన్నారు. వైఎస్సార్ నగర్ ప్రాంతానికి మరో కోటిన్నర నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎంపీ ప్రజలకు సూచించారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించి అత్యధిక నిధులను తీసుకొస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## స్కానింగు సెంటర్ల ఆకస్మిక తనిఖీలు



**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని రాఘవేంద్ర, శ్రీసాయిపథం, సరస్వతి స్కానింగు సెంటర్లు, వెంకటరమణ ఆసుపత్రిలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం పెంచలయ్య ఆదేశాలతో శనివారం జిల్లా ప్రోగ్రాం అధికారులు, జిల్లాస్థాయి సలహా కమిటీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేశారు. పిసి, పిఎన్‌డిటీలు చట్టప్రకారం లింగ నిర్ధార్ణ పరీక్షలు చేయరాదని, చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని వారు హెచ్చరించారు. ఫామ్-ఎఫ్‌లను క్రమం తప్పకుండా అప్‌లోడ్ చేయాలని, స్కానింగు నివేదికలు. బిల్లులపై చట్టాన్ని గురించి ప్రజలలో అవగాహన కొరకు ముద్రణ (స్టాంపు) తప్పనిసరిగా ఉండాలన్నారు. డిస్‌ప్లే బోర్డులు, 3 నిర్ధేశిత ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలో జిల్లా ప్రోగ్రాం అధికారి బి శ్రీనివాసరావు, కె కనకరత్నం, కమిటీ సభ్యులు ఐ శ్రీనివాసరావు,కె కుసుమకుమారి, జి కవితారెడ్డిలు పాల్గొన్నారు.

## మాలకొండలో భక్తులకు శీఘ్రదర్శనము



**వలేటివారిపాలెం అక్టోబరు 14, ప్రభాతవార్త** మాలకొండలో శనివారం భక్తులకు శీఘ్రమే శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారి దర్శనం లభించింది. అమావాస్య శనివారం కావడంతో భక్తులు తక్కువ సంఖ్యలో మాలకొండ సందర్శించారు.తద్వారా స్వామివారికి రూ.4.6లక్షల మేర ఆదాయం సమకూరింది. ప్రతి శనివారం 6నుంచి 7వేల మందికి పైగా భక్తులు హాజరయ్యే వారు.తద్వారా సుమారు రూ.8 నుంచి 10లక్షల వరకు ఆదాయం సమకూరేది.ఈ సారి సుమారు 4వేలకి లోపే భక్తులు హాజరైనట్లు అంచనా. తద్వారా ఆదాయం సైతం గణనీయంగా తగ్గింది. మాలకొండలో ప్రతి శనివారం స్వామివారి సర్వ దర్శనానికి సుమారు 3 నుంచి4గం॥ల సమయం వెచ్చించాల్సి వచ్చేది, అయితే ఈ సారి కేవలం అరగంట లోపే దర్శనం లభించందని పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.త్వరితగతిన భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదం అందించడంతో సేవకులును, అధికారులును పలువురు భక్తులు అభినందించారు.ఈ సందర్భంగా మాలకొండలో వలేటివారిపాలెం జెడ్పీటీసీ భారతి మాట్లాడుతూ భక్తుల మెరుగైన వసతులు కల్పించడంలో అధికారుల పనితీరు కృషి ప్రశంసనీయమన్నారు.

ఆదాయం:4.6లక్షలే.అష్టోత్తర పూజల వలన రూ.4,250లు,కుంకుమార్చన పూజలవలన రూ.16,400లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.16,775లు,వాహనపూజల వలన రూ.2,080లు,ప్రత్యేకదర్శనం వలన రూ.1,13,100లు,స్థలపురాణ పుస్తకాల అమ్మకం వలన రూ.840లు,రూములు అద్దెల వలన రూ.13,360లు, కవర్లు అమ్మకం వలన రూ4,200లు, లడ్డుప్రసాదం అమ్మకం వలన రూ.1,42,585లు, అన్నదాన విరాళాలుగా రూ.1,25,032లు ఇతర విరాళాల వలన రూ.23,550లు వెరసి రూ.4,62,172ల మేర స్వామివారికి ఆదాయం సమకూరింది.ఈ విషయమై ఆలయ కార్యనిర్వహణాధికారి కె.బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వారం అమావాస్య ప్రభావం వలన భక్తుల సంఖ్య తగ్గి ఉండొచ్చునా న్నరు.

## కావలి వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త 2024లో జరిగే ఎన్నికలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని తిరిగి వైఎస్‌ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా శనివారం వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని అభినందించారు. ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పటికే రెండు పర్యాయాలు కావలి నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించడం తెలిసిందే. మరోసారి కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయనను ప్రకటించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. దుశ్సాలువాలతో, పూలమాలలతో ఎమ్మెల్యేని సత్కరించారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు పాల్గొన్నారు.

## ఒంటి కాలిపై నిరసన




నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం చంద్రబాబు ఆరోగ్య రీత్యా తక్షణమే మెరుగైన వైద్యం కోసం ఎయిమ్స్, సూపర్ స్పెషాలిటీ తరలించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావుతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డు మీద ఒంటి కాలిపై నిల్చుకుని నిరసన తెలిపారు. శనివారం నగరంలోని 47వ డివిజను గుప్తాపార్కు సెంటర్లో చంద్రబాబుకు మద్ధతుగా నిరసన కార్యక్రమాన్ని ఆ డివిజను అధ్యక్షుడు డాక్టర్ గణేష్‌కుమార్ చేపట్టారు. ఈ నిరసనలో ముఖ్యఅతిదిగా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబుని అంతమొందించాలని చూస్తున్నాడన్నారు. ఆ కుట్రలో భాగంగానే జైల్లో ఉన్న చంద్రబాబుకి ఆరోగ్యం బాగాలేకున్నా సరైన వైద్యాన్ని కూడా అందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక 2024 ఎన్నికల్లో చంద్రబాబు బయట ఉంటే తమపార్టీ అడ్రస్సు గల్లంతు అవుతుందనే భయం జగన్‌కి పట్టుకుందని, దీంతో ఆయనను ఎలాగైనా జైలు నుంచి విడుదల కాకుండా అంతమొందించాలని చూస్తున్నాడనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. చంద్రబాబుకి ఏదైనా అందుకు బాధ్యులైనా ఏ ఒక్కరిని వదలబోమని సుబ్బారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట భాస్కర్, రాళ్ళ సురేష్, రమణయ్య, ఆనంద్, సాదన రత్నం, వజ్రావతమ్మ, సరోజనమ్మ, పవిత్ర, మోపూరు క్రిష్ణయ్య, రెహమాన్, ఆర్కాట్ శ్రీనివాసులు, కంచి క్రిష్ణ, మన్నార్ స్వామి, సిద్ధకళాచారి, పుంగావనం శివ, పదవి రత్నం, శేషయ్య, చిన్నబ్బాయి, జయంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 15 నుండి సంగమేశ్వరుని సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలు



**సంగం అక్టోబర్ 14ప్రభాతవార్త** ఈనెల 15 నుండి సంగమేశ్వరుని సన్నిధిలో 24వ తేది వరకు శరన్న వరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వ హించనున్నట్లు నిరా వ్రహకులు తెలిపారు. ఆలయ కమీటి వారు భక్తుల రాక కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లుచేస్తు న్నారు. ఉత్సవాలలో అమ్మవారు ప్రతిరోజు ప్రత్యేకంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారంలో దర్శనమివ్వనున్నారు.భక్తులు కామాక్షితాయి అమ్మ వారిని దర్శించుకొని ఆమె కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# 20వేల కోట్లతో మత్స్యరంగానికి ప్రోత్సాహం

**-రాష్ట్రంలో మత్స్యరంగం అభివృద్ధికి రూ.2500కోట్లు మంజూరు**
**-దేశంలోని 30శాతం మత్స్యసంపద ఆంధ్రాలోనే ఉంది**
**-త్వరలోనే జువ్వలదిన్నె ఫిషింగ్‌హార్బర్స్ జాతికి అంకితం**
**-కేంద్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి పురుషోత్తం రూపాల వెల్లడి**





**నెల్లూరు,అక్టోబరు14 ప్రభాతవార్త-విద్య** ప్రధా న మంత్రి మత్స్య సంపద యోజన పథకంద్వారా దేశంలోని మత్స్యరంగాన్ని ప్రోత్సహించేందుకు రూ.20వేల కోట్లు ఖర్చు చేయనున్నామని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖమంత్రి పురుషోత్తం రూపాల పేర్కొన్నారు.శనివారం నగరంలోని స్థానిక విఆర్‌సి మైదానంలో ఏర్పాడుచేసిన సింహపురి సేంద్రీయ మేళాను ఆయన రాష్ట్రమ త్స్య శాఖమంత్రి సీదిరి అప్పలరాజుతో కలిసి ప్రారం భించారు. తొలుత సేంద్రీయ, మత్స్య ఉత ్పత్తుల, ఆహార పదార్థాలు, చిరుధాన్యాల సా ్టల్స్‌ను మంత్రులు సందర్శించారు. అనంరతం ఏర్పాటుచేసిన సభలో ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పురుషోత్తం మాట్లాడుతు రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి కేంద్ర పూర్తి సహాయ సహకారాలు అంది స్తుంద న్నారు. ఇప్పటికే రూ.2500కోట్లరూ పాయలతో ఏర్పాటుచేసిన ప్రాజెక్టులను ఆంధ్రాకు ఇవ్వటం జరిగిందన్నారు. మరో రెండు ప్రాజెక్టులకు కూడా తమ రాష్ట్రానికి ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు కోరు తున్నారని, దీనిపై త్వరలోనే మంచి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రధానమంత్రి మత్స్యసందన యోజన పదకం కింద అత్యధికంగా ఆంధ్రాలోనే లబ్ధిదారులు ఉన్నారన్నారు. కృష్ణపట్నం వద్ద ఫిషింగ్ జెట్టిని త్వరలోనే ఏర్పాటుచేసేందుకు సన్నాహకాలు చేస్తున్నామన్నారు. సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా గుజరాత్, మహారాష్ట్ర, గోవా కర్ణాటక, కేరళ, తమిళనాడు, మీదుగా జలమారగ ంలో ప్రయాణిస్తూ కృష్ణపట్నం చేరుకోవటం జరిగిందన్నారు. ఈ జల మార్గ పర్యటన ద్వారా తీర ప్రాంతాల అబివృద్ధి, మత్స్యకార ప్రజల జీవన స్థితిగతులు, మౌళిక వసతుల కల్పన వంటి వాటిని తెలుసుకో గలిగామన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకార రంగానికి ప్రధాన్యత ఇవ్వలేదని, ప్రధాని నరేంద్ర మెదీ అధికారంలోకి రాగాన ఓ నూతన శాఖను ఏర్పాటుచేసి తనను మంత్రిగా నియమించటం జరిగిందన్నారు. దేశంలో మూడు కోట్లమత్స్యకారకుటుంబాలకు 8000 కిలోమీటర్ల మేర తీరప్రాంతం ఉందని, దేశంలోని మత్స్యసంపదలో 30శాతం రాష్ట్రంలోనే లబిస్తుందన్నారు. ప్రజలు డిల్లీ చుట్టూ తిరగకుండా మంత్రులే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలనుతెసుకునే లా చేసిన ఘనత ప్రధాని మోదీ కే దకు ్కతుందన్నారు. ప్రతీ ఒక్కరి ఆహారంలో మత ్స్యకార ఉత్పత్తులు బాగం కావాలని కోరారు. గుజరాత్‌కు చెందిన అమూల్ మిల్క్ కో ఆపరేటివ్ సంస్థ పెద్ద ఎత్తున మార్కెటింగ్ చేసి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇదే తరహాలో మత్య్సకార ఉత్పత్తులను కూడా భారీ స్థాయిలో మార్కెటింగ్ చేయనున్నామన్నారు. త్వరలోనే జువ్వలదిన్నె ఫిషింగ్ హార ్బర్ ను జాతికి అంకితం చేయనున్నానని తెలిపారు. రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు 95శాతం పూర్తి అయ్యాయన్నారు. గతంలో ఎన్న డూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మత ్స్యకార అభి వృదికి తోడ్పాటునందిస్తుందన్నారు. మత్స్యకార బరోసా కింద ఒక్కో కుటుంబానికి రూ.10వేల నగ దుతో పాటూ రాయితీతో డిజిల్, మరణించిన మత ్స్యకార కుటుంబాలకు రూ.10లక్షల నష్టపరిహారం అందిస్తున్నామన్నారు. పులికాట్ సరస్సుకు సంభందించి డ్రెడ్జింగ్ కు త్వరలోనే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం పలు సమస్యలపై మత్స్యకార సమస్యలపై సంఘ నాయకులు మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు బీదా మస్తాన్‌రావు, బివిఎల్ నరసింహారావు, మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు, ఆప్కాప్‌చైర్మన్ అనిల్‌బాబు, ఇన్‌చార్జ్ కలెక్టర్

## సమతా భారత్ నిర్మాణమే ధ్యేయంగా పనిచేయాలి




**కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త** సమతా భారత్ నిర్మాణమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, బౌద్ధ ధర్మాన్ని ఆచరించాలని నాగసేన బౌధి, గాండ్ల హరిప్రసాద్ బౌధిలు తెలిపారు. కావలి అంబేద్కర్‌నగర్‌లోని అంబేద్కర్ బుద్ధ విహార్‌లో జనప్రకాషిణి ఆధ్వర్యంలో శనివారం 67వ వార్షిక నవయాన బౌద్ధధమ్మ దీక్షోత్సవాలు, ఉపాసక పాలేటి పుల్లయ్య బోధి, ఉపాసిక పాలేటి మహలక్ష్మిల స్వచ్ఛంద పదవీ విరమణ సందర్భంగా వారికి అభినందన కార్యక్రమం జరిగింది. అనంతరం బుద్ధ విహార్ నుండి ట్రంకురోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు నవ్యాన బౌద్ధ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగసేన బౌధి, హరిప్రసాద్ బౌధిలు మాట్లాడారు. 67 సంవత్సరాల క్రితం లక్షలాది మందితో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇదే రోజు బౌద్ధ మతాన్ని స్వీకరించడం జరిగిందన్నారు. సమతా భారత్ నిర్మాణం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తున్న పాలేటి పుల్లయ్య బోధిని, ఆయన సతీమణి పాలేటి మహాలక్ష్మిలకు పూలబొకెలు అందజేసి పూలమాలలు వేసి దుశ్సాలువాలతో ఘనంగా సత్కరించారు. పుల్లయ్య బోధి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బౌద్ధ ధర్మాన్ని పాటించి నవ భారత నిర్మాణమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం జయప్రకాష్ (జెపి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడుదాం



**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ రాష్ట్రంలో చేస్తున్న రాక్షస, అరాకపు పాలనకు చరమగీతం పాడుదామని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న గోమతి క్యాంపు కార్యాలయంలో నారాయణ 5, 8, 15, 40 డివిజన్ల పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకి ప్రపంచ ప్రజలంతా తోడుగా ఉన్నారని త్వరలోనే ఆయన బయటకు వస్తారన్నారు. రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపు పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి 2024లో టీడీపీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, అంచూరు శ్రీనివాసులునాయుడు, అంచూరు జానకి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు




**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 14, ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విజబుల్ పోలీసింగ్, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్, పేకాట స్థావరాలు, అక్రమ రవాణా అరికట్టుటపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ నేర పూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టడి చేసుందుకే జిల్లాలో పక్కాగా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్న నెల్లూరు పోలీసులు. రోడ్డు ప్రమాదాలు నివారణ, అక్రమ రవాణా అడ్డుకట్ట, డ్రంక్ అండ్ డ్రైవ్ , పత్రాలు లేని వాహనాలు, నెంబర్ ప్లేట్‌లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొరడా ఝులిపించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలను అసౌకర్యానికి గురి చేసే బహిరంగ మద్యపానంపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్న నెల్లూరు పోలీసులు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి వలన స్థానికంగా ఉండే ప్రజలకు ఇబ్బంది కలగడమే కాక, మహిళలపై నేరాలు జరిగేందుకు అవకాశం ఉందని అందువల్ల రోడ్డు, నడకదారులు, శివారు ప్రాంతాలలో విస్తృతంగా, నిర్మానుష ప్రాంతాలు, వంతెనలు, కల్వర్టులు, అటవీ ప్రాంతాలు, పార్కులు, రహదారులు పక్కన, పాడుబడిన భవనాల్లో ఆకస్మిక దాడులు చేస్తున్నట్లు తెలిపారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ, బెదిరింపులకు, ఆకతాయి చర్యలకు పాల్పడే వారందరిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి కేసులు నమోదు చేయడం, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. వాహనదారులు సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ ఆటో సైడ్ సెట్టింగ్, డెఫెక్టీవ్ నెంబరు ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు ఈ చలానా ద్వారా జరిమానాలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు నిబంధనలు అతిక్రమించిన వారిపై జిల్లా వ్యాప్తంగా ఈ చలానా విధించడం జరిగిందని తెలిపారు. విస్తృతంగా వాహనాలు తనిఖీ చేసి 7099 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, వివిధ కోర్టులలో రూ.85,42,000 ఫైన్, ఈ సంవత్సరం 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో 14 మందికి 3 నుంచి 7 రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్‌పై విస్తృతంగా దాడులు నిర్వహించి 11689 కేసులు నమోదు చేసి రూ.9,04,200 జరిమానాలు, జిల్లాలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు పేకాట స్థావరాలపై రైడ్‌లు నిర్వహించి 27 కేసులు, 125 ముద్దాయిలు, రూ.1,58,360 నగదు, సింగిల్ నెంబరు స్థావరాలపై దాడులు నిర్వహించి 40 కేసులు, 123 మంది ముద్దాయిలు రూ.1,44,700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. చట్ట విరుద్ధ అసాంఘిక కార్యకలాపాల గురించి, బహిరంగ మద్యపానం గురించి సమాచారాన్ని టోల్‌ఫ్రీ నెంబరు డయల్ 100 ద్వారా గానీ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు తెలియజేశారు.

## 30 వేల మెజార్టీతో మూడో సారి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయం



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో 30 వేల మెజార్టీతో కావలి నియోజకవర్గం నుండి మూడో సారి ఎమ్మెల్యేగా తాను విజయం సాధించడం ఖాయమని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాపై ఎంతో నమ్మకంతో ముందుగానే నన్ను కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సియంకు కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరులో జరిగిన వైసిపి సమావేశంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల సమక్షంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ప్రకటించడం జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికలలో 30 వేల మెజార్టీతో గెలుపొందుతామని చెప్పారు. పార్టీ నుండి సస్పెండ్ చేసిన వ్యక్తితో కొంతమంది సమావేశానికి రావడం జరిగిందని వారు ఎవరు కూడా నాకు వ్యతిరేకం కాదన్నారు. వారందరూ కూడా వచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు అండగా వుంటూ కావలి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. నన్ను నమ్ముకున్న కార్యకర్తకు ఎల్లవేళలా అండగా వుంటానని తెలిపారు. ఏమైనా పొరపాట్లు జరిగి వుంటే అన్నింటిని పక్కన పెట్టి పనిచేయాలని కోరారు. తెలుగుదేశం, దత్తపుత్రుడు అందరం కలిసి గుంపుగా వచ్చి పోటీ చేస్తామని చెబుతున్నారని మేము ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్దంగా వున్నామని తెలిపారు. కావలి నియోజకవర్గం నుంచి గెలిచి సియం జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామని తెలిపారు.ఈ సమావేశంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో ఆర్వో ప్లాంట్ పునరుద్దరణ

**బిట్రగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త** : బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు అన్ని వేళలా తాగునీరు అందుబాటులో వుండే విధంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసి మరమ్మతులకు గురైన కూలర్‌ని శనివారం పునరుద్దరించినట్లు ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ తెలిపారు. దాతల సహకారంతో 2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన కూలర్‌కు మరమ్మతులకు గురైంది. దీనికి మరమ్మతులు చేయడంతో పాటు మరో 40 వేల రూపాయలు వెచ్చించి ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొండబిట్రగుంట దేవస్థానానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కొండబిట్రగుంట దేవస్థానం దిగువున స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 75 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన అన్నదాన సదన్ భవనానికి ఈ నెల 16వ తేదిన సింహద్వార ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నూతన అన్నదాన సదన్ భవనం, కార్యనిర్వాహణాధికారి పరిపాలన భవనం నిర్మాణాలు పూర్తి కానున్నాయని నవంబరులో వాటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## ఉపాధ్యాయుడి సహకారంతో విద్యార్దులకు విహారయాత్ర




**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి చెందిన చీదరాల చెన్నయ్య దగదర్తి మండలం నారాయణపురం ( దక్షణమిట్టలో) ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. నిత్యం విద్యార్దులకోసం ఆయన పరితపిస్తుంటారు. తన సొంత ఖరు చ్చలతో పాఠశాల విద్యార్దులను విహార యాత్రకు తీసుకొని వెళ్లి మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేశారు. వారికి బోజన వసతులు కూడా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లల్ని కేవలం పాఠశాలకే పరిమితం చేయకూడదని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. తన పాఠశాలలో విద్యార్దులందరు ఉన్నత స్దితికి ఎదగాలని ఆయన కాంక్షించారు. చెన్నయ్య కృషిని విద్యార్దుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

## ఆరోగ్యం ప్రజల హక్కు చట్టంగా ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

**బిట్రగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 13వ తేదిన నిర్వహించిన వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షలో ఆరోగ్యం అన్నది ప్రజల హక్కుగా వుండాలని ప్రకటించడాన్ని రాష్ట్ర ప్రజా ఆరోగ్య వేదిక అధ్యక్షులు డాక్టర్ మేకల వెంకట రమణయ్య స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం ఇది ప్రకటనకు మాత్రమే పరిమితం కాకుండా ప్రభుత్వం వెంటనే చట్టాన్ని చేయాలని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా దీన్ని చేర్చాలని తాము డిమాండ్ చేస్తూ ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వినతి పత్రాన్ని పంపినట్లు తెలిపారు. ఇప్పటికే రాజస్థాన్‌లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఆరోగ్య హక్కును చట్టంగా చేసిందని ఆ వినతి పత్రంలో సియం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా ఆరోగ్య సమస్యలపై ప్రజా ఆరోగ్య వేదిక చాలా సంవత్సరాల నుండి క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుందని కావున ఈ చట్టాన్ని అమలు చేసే ముందు ఇందుకు సంబంధించిన విధివిధానాల రూపకల్పనపై తమవంతు ప్రభుత్వానికి పూర్తి సహకారాన్ని అందిస్తామని మీ స్పందన కోసం తాము ఎల్లప్పుడు సిద్దంగా వుంటామని ఆయన పేర్కొన్నారు.

## వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ మునీర్‌జాన్



**కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కావలి పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు షేక్ మునీర్‌జాన్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ ఎంపిక వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసు, రాష్ట్ర కార్యదర్శులు శివశంకర్‌రెడ్డి, రఘురామిరెడ్డిల నేతృత్వంలో జరిగింది. మంచి మనిషి, మృదు స్వభావి, విద్యా వ్యవస్థకు సంబంధించిన సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యల్ని చక్కగా అవకలనం చేసుకుని ఆ సమస్యల పరిష్కారమే పరమావధిగా పెట్టుకుని అహర్నిశలు పాటుపడ్డారు. ఈ సందర్భంగా షేక్ మునీర్‌జాన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా వైఎస్ఆర్‌టిఎఫ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికకు సహకరించిన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి, సహరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## సంయుక్త నృత్య కళానిలయం చిన్నారుల్ని అభినందించిన కృష్ణారెడ్డి



**కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త** : నెల్లూరు నగర టౌన్‌హాలులో శనివారం జరిగిన నెల్లూరు జిల్లా డాన్స్ మాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కావలి పట్టణం సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు లిఖిత, వారి శిష్య బృందం మానస్వి, శివ నాగేశ్వరి, దుర్గా పావని, షమియ, గాయత్రి, హరణి, మోక్ష, సాయి, జెన్యలు మహిళలపై జరుగుతున్న అఘాత్యాలను, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న అఘాత్యాలను, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై నాట్య గురువు లిఖిత, వారి శిష్య బృందం చేసిన నృత్యం చాలా అద్భుతంగా వుందని వారిని అభినందించారు. అనంతరం నాట్యగురువు లిఖితకు మెమెంటో అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సేవలను అందరికి తెలియజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## మాలకొండలో చంద్రబాబు ఆరోగ్యంగా వుండాలని సుదర్శన హోమం



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** : మాలకొండలో వెలసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా వుండాలని శనివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సుదర్శన హోమాన్ని నిర్వహించారు. చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యవంతంగా, ఎటువంటి మచ్చలేకుండా జైలు నుండి త్వరగా బయటకు రావాలని స్వామి వారిని వేడుకున్నట్లు మాలేపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, కావలి పట్టణ 31వ వార్డు పార్టీ ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, పార్టీ నాయకులు పులివర్తి రవీంద్ర, ఇరువూరి సందీప్, ఇరువూరి పిచ్చపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భోగిరి సరోజనమ్మ జయంతికి పేదలకు అన్నదానం



కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త కావలి పట్టణం క్రిస్టియన్‌పేట మూడవ లైన్‌కు చెందిన భోగిరి సరోజనమ్మ 72వ జయంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు శనివారం పేదలకు అన్నదానం చేశారు. తొలుత ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె భర్త బి.ప్రభాకర్‌రావు, ఉన్నత ఉద్యోగాలలో వున్న ఆమె కుమారులు సరోజనమ్మ ఆశయ సాధన కోసం పట్టణంలోని పేద ప్రజలు 250 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం సరోజనమ్మ కుమారులు డిఎస్పీ బి.మోజస్‌పాల్, ఇరిగేషన్ ఇంజనీర్ బి.అరుణ్‌కుమార్, ప్రభుత్వ డాక్టర్ బి.ప్రభావతి సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.జాన్, బి.విన్సెంట్, రామకృష్ణ, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**ఆత్మకూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని బైపాస్‌రోడ్‌లో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో మహాలయ అమావాస్య సందర్భంగా శనివారం పేద బ్రాహ్మణ పూజారులకు ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త ఏటూరు సుధాకర్‌రెడ్డి ఆయన సతీమణి తీర్థకుమారి దంపతులు 50వేల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా టెంకాయతోపులో వెలసియున్న రాధాకృష్ణ దేవాలయం ప్రధానర్చకులు రామయ్యస్వామి మాట్లాడుతూ ప్రతి ఏడాది మహాలయ అమావాస్య సందర్భంగా సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు పేద బ్రాహ్మణ పూజారులను సత్కరిస్తున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడి దీవెనలుఎప్పుడూ ఉంటాయన్నారు. సుమారు 25కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఏటూరు అశోక్‌రెడ్డి, ప్రధానార్చకులు వి.కృష్ణమూర్తిశర్మ, ఆత్మకూరు పట్టణంలోని పలువురు పూజారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ఆత్మకూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని క్రిస్టియన్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్ ఫీడర్ పరిధిలో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఎఇ లావణ్య తెలిపారు. క్రిస్టియన్‌పేట సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్ ఫీడర్ పరిధిలో ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు పరిధిలో మరమ్మత్తులు కారణంగా ఆదివారం ఉదయం 8నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉటుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఎఇ తెలిపారు. క్రిస్టియన్‌పేట ప్రాంతం, బాలికల హైస్కూల్ ప్రాంతం, కూరగాయల మార్కెట్, బస్టాండ్, ప్రధాన బజారులోని కొంత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎఇ లావణ్య తెలిపారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్తల కృష్ణయ్య



**చేజర్ల, అక్టోబర్14, ప్రభాతవార్త:** బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్తల కృష్ణయ్యను శనివారం జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి నియమించారు. మండలంలోని బోడిపాడుకు చెందిన బత్తల కృష్ణయ్య కార్యకర్తగా తన రాజకీయ జీవితం ప్రారంభించి సుమారు నాలుగు దశాబ్దాలుగా కార్యకర్త నుండి జిల్లా నాయకుడిగా ఎదిగాడు. బిజెపిలో ఆయనకు ఎప్పుడూ పదవుల్లో సముచిత స్థానం లభిస్తుంది. మండలంలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి ప్రతి సమస్యకు పరిష్కార మార్గం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. ఆయన్ను గుర్తించిన పార్టీ అధిష్టానం కృష్ణయ్యకు సముచిత స్థానం కల్పించింది. బత్తల కృష్ణయ్యలాంటి మంచి వ్యక్తికి ఈ పదవి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. బత్తల కృష్ణయ్యను మండల ప్రజలు, పార్టీ నాయకులు కుంకు బాలయ్యనాయుడు, తెల్లపాటి రామానాయుడు, గుండాల విజయభాస్కర్‌రెడ్డి, వరికూటి ప్రేమ్‌చంద్, భద్రయ్య, మహేష్ తదితరులు అభినందించారు.

## యానాదులకు రాజకీయ ప్రాతినిద్యం కల్పించాలి




**జలదంకి, అక్టోబర్14, ప్రభాతవార్త :** గిరిజన తెగలలో అత్యధిక జనాభాకలిగిన యానాదులకు రాజకీయ ప్రాతినిద్యం కల్పించాలని యానాదులసంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి పెంచలయ్య డిమాండ్ చేశాడు. శనివారం జలదంకి పంచాయతి పరిధిలోని నెహ్రూనగర్ గిరజన కాలనీలో యానదుల సంక్షేమసంఘ ప్రాంతీయ సమావేశం జరిగింది. రాష్ట్రం లో యానాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించి భవిషత్ కార్యాచరణను ప్రకటించారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు దాదాపు పదిలక్షల జనాబాకలిగిన యానాదులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత జనాబావున్న తమకు ఆయా నియోజకవర్గాలలో రాబోయే సాదారణ ఎన్నికల్లో ఐదు అసంబ్లీ సీట్లు కేటాయించాలన్నారు. అలాగే ఎం.ఎల్.సి ఇచ్చి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. అలా ప్రాధాన్యత కల్పించిన పార్టీలకే ఈసారి తమ జాతి మద్దతు వుంటుందని స్పష్టంచేశారు. చట్ట సభలలో రాజకీయ ప్రాతినిద్యం కల్పించాలన్న డిమాండ్‌తో జనవరిలో నెల్లూరు నగరంలో యానాదుల రాజకీయ ధూమ్, దామ్ నిర్వహించ బోతున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలలనుంచి యానాదులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమను ఎంతగ నిర్లక్ష్యానికి గురిచేస్తున్నాయో అందరికి తెలిసిందేనని పెంచలయ్య ఆవేదన వ్యక్తంచేశారు. అందుకని ఇక ఉపేక్షించే పనేలేదని తమకు ప్రాదాన్యత కల్పిస్తామని మేనిఫేస్టోలో ప్రకటించే పార్టీకే తమ మద్దతు వుంటుందని ఖరాకండిగ చెప్పారు. అన్ని కులాలవారికి న్యాయం చేస్తున్న పార్టీలు తమ తెగను ఎందుకు నిర్లక్ష్యానికిగురిచేస్తున్నాయని ప్రశ్నించారు. అనంతరం ప్రాంతీయ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగ కొమరగిరి సుబరాయుడు, ప్రధానకార్యదర్శిగ నారాయణ, సభ్యులను ఎంపికచేశారు. ఈసమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తలపల సాంబయ్య, ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చేవూరి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు రావూరి కృష్ణయ్య, నేతలు చెంబేడి వుష, ఇండ్ల రమ్య, కల్లూరు వరలక్ష్మి, కలుగోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యుద్దప్రాతిపదికన మరమ్మతులు



**కోవూరు, అక్టోబర్14 ప్రభాతవార్త :** కోవూరులోని ట్రాన్స్‌కో డివి జన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి 2 గంటల వరకు 33/11 కేవీ ఇంటర్ లింక్ లైన్ వర్క్‌తో పాటు ఎన్ టీఎస్‌లోని 132 కేవీ ప్రాంగణంలోని పలు చెట్లను తొలగించే కార్యక్రమాన్ని కోవూరు ట్రాన్స్‌కో డీఈ సతీష్ పర్యవేక్షణలో ట్రా న్స్‌కో సిబ్బంది చేపట్టారు. దాదాపు 6 గంటల పాటు శ్రమించి యుద్దప్రాతిపదికన పనులు పూర్తిచేసి 6 గంటల తరువాత విద్యుత్ సరఫరా ఇవ్వడంతో కోవూరు మండల ప్రజానీకం ఊపిరి పీల్చుకున్నారు.

## పొదుపు మహిళలకు రుణ సౌకర్యం కల్పించాలి



**కోవూరు, అక్టోబర్14 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మంజూరైన పొదుపు మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించేలా వీవోఏలు ప్రత్యే చొరవ తీసుకోవాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు కూడా ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న వారంలోగా గృహాలు మంజూరైన పొదుపు మహిళలందరికీ రుణ సౌకర్యం కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా వీవోఏల వారీగా పనితీరుపై సమీక్షించారు.

## నీలాగా అవినీతికి పాల్పడే ఛాయలు కూడా పురంధ్రీశ్వరికి లేవు

**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** నీలాగా క్విడ్‌ప్రోకోల్ వాటాలు పొందే అవినీతి పాల్పడే ఛాయలు కూడా పురంధ్రీశ్వరీలో మచ్చుకకి కూడా కనపడవని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నమామి గంగే ప్రముఖ్ మిడతల రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్రీశ్వరికి చంద్రబాబు అవినీతిలో వాటా ఎంతంటూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలను మిడతల రమేష్ తీవ్రంగా ఖండించారు. అవినీతి విజయసాయిరెడ్డికి అందరూ అవినీతిపరులులా కనిపిస్తున్నారన్నారు. క్విడ్‌ప్రోకోలో వాటాలు తీసుకుని నీలాగా జైలు జీవితాన్ని ఎవరు గడపలేదు విజయసాయి అని, బీజేపీలో అవినీతిపరులకి చోటు ఉండదని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల నేతలు, కార్యకర్తల గొంతును జగన్ సర్కారు నొక్కుతోందన్నారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను బీజేపీకి ఒకే సిద్ధాంతం ఉందన్నారు. ఏపీలో జరుగుతున్న అరాచకాలకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి పురంధ్రీశ్వరి తీసుకెళ్ళారన్నారు. అది చూసి ఓర్వలేని విజయసాయిరెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. నెల్లూరులో జరిగిన విజయసాయిరెడ్డి మీటింగులోనే ప్రజాస్వామ్యం లేదని, అందుకు నిదర్శనం కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సంఘటనేనన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంచర్ల



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంచర్ల మురళీకృష్ణనాయుడుని నియమించారు. ఆయన పూర్వ విద్యార్థి పరిషత్ నాయకులుగా, బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్య క్షులుగా, కిసాన్ మోర్చ కార్యదర్శిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు. తనపై వున్న అపారమైన నమ్మకంతో బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గు బాటి పురందేశ్వరికి, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామికి, సంఘటన మంత్రి మధుకర్‌కు, జిల్లా అధ్యక్షులు వంశీరెడ్డికి ధన్య వాదాలు తెలిపారు. రైతుల సమస్యలపై ముందుండి పరిష్కారానికి కృషి చేసూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తూ ప్రజలకు, రైతులకు అండగా వుంటానని తెలిపారు.

## పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్14 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని 3 మండలాలకు సంబంధించిన పాడి రైతులు ఈ సీజన్‌లో వచ్చే అంటువ్యాధులపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలోని ప్రతి ఆర్‌బీకేలో పశు సహాయకులు ఉన్నారని, వారి ద్వారా ప్రభుత్వం పశు వైద్యశాఖకు సంబంధించి అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించేలా వారికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి ఆర్‌బీకే పరిధిలో ఉన్న పాడి రైతులు కృత్రిమ గర్భధారణపై మరింత అవగాహన చేసుకోవడమే కాకుండా మేలు జాతి పెయ్యదూడల పథకంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. తద్వారా పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. పశు సహాయకులు కూడా శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో అమలు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా దాసరి ప్రసాద్



**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కొత్త నాయకులకు అవకాశం కల్పిస్తున్నట్లు అందులో భాగంగా నూతన జిల్లా కమిటీలో ప్రధాన కార్యదర్శిగా దాసరి ప్రసాద్‌ని నియమిస్తున్నట్లు ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలి



**వింజమూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య పేర్కొన్నారు. విద్యార్థులతో గ్రంథాల యాధికారి కార్యక్రమంలో భాగంగా శనివారం వింజమూరు గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి కొండయ్య విద్యార్థులతో పుస్తకపఠనంగా వించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఉత్తర్వుల మేరకు పట్టణంలోని ప్రభుత్వ , ప్రపేటు పాఠశాలల్లో దసరా సెలవులను పురస్కరించుకొని విద్యార్థులు గ్రంథాలయం వచ్చేలా ఉపాధ్యాయులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారికి చిత్రలేఖనం, చదవడం, సమీక్షించడం, ఆంగ్లభాష నైపుణ్యం తదితర ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పిరమిడ్ కేంద్రంలో గదుల నిర్మాణానికి భూమి పూజ



**వింజమూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీవేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్ర ప్రాంగణంలో వంటతయారుచేసేందుకు అన్నపూర్ణేశ్వరి భవన్, ధ్యానులు భోజనం స్వీకరించేందుకు పత్రీజీ భవన్, సేవ చేసే వారికి కోసం మహాలక్ష్మి భవన్ నిర్మాణాలకు శనివారం భూమి పూజ నిర్వహించారు. కోదాడ గ్రాండ్‌మాస్టర్ రాంతా విజ్ఞాన స్పెషలిస్ట్ అల్లాబక్షు పూజ నిర్వహించారు. ఆధ్యాత్మిక పుస్తకాల కోసం సరస్వతీ ప్రాంగాణాన్ని ప్రారంభించారు. రాంతా జ్ఞాన ం ద్వారా అన్ని సమస్యలను తొలగించుకోవచ్చని లివర్, క్యాన్సర్ వలన బాధపడి ఎంతో మంది ధ్యానం ద్వారా బయట పడ్డారన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక పిరమిడ్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, ధ్యానులు పాల్గొన్నారు.

## అపుస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు



**నెల్లూరు, అక్టోబరు14 ప్రభాతవార్త-విద్య** : నెల్లూరు జిల్లా అపుస్మా ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్థానిక నేతాజీ ప్రైవేట్ స్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా అపుస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీసుబ్బారెడ్డి మాట్లాడుతు ప్రతి నెల రెండవ శనివారం ఒకో క అంశంపై స్టేట్ రిసోర్స్ పర్సన్స్‌తో శిక్షణా తరగతులను సొంత ఖర్చులతో నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం తాము అడిగిన వెంటనే శిక్షనా తరగతుల్లో పాల్గొన్న కె.రామయ్యకు ధన్యవాదాలు తెలిపారు. అపుస్మా గ్రూప్‌ఆఫ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల్లో నైపుణ్యం పెంచేందుకు ఇటువంటి శిక్షణా తరగతులు ఉపకరిస్తాయన్నారు. అపుస్మా సీనియర్ నాయకులు స్వర్గీయ మనోహర్‌రెడ్డి ప్రారంభించిన ఈ శిక్షణా తరగతులను కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, జిల్లా కోశాధికారి కృష్ణారావు, ఈ అబ్యాస్ కన్వీనర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎడిఎఫ్ ద్వారా అభివృద్ధికి భాగస్వాములు కండి



**ఆత్మకూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా అభివృద్ధిపనులు విద్య, వైద్యం, వ్యవసాయం, మౌళిక సదుపాయాలు, పరిశ్రమలు, నిరుద్యోగ యువతకు జీవనోపాది కల్పన తదితర అంశాల్లో ఆత్మకూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి భాగస్వాములు కావాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని ఐఐటి కళాశాలలో రెండు రోజులపాటు ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై దేశ, విదేశాలకు చెందిన పలు రంగాల్లో నిష్ణాతులైన ఎన్‌జిఒలతో ఎమ్మెల్యే వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధిపనులు చేసేందుకు నియోజకవర్గంలో ఉండే బయటదేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారందరిని ఒకే వేదికపైకి తెచ్చి ఎడిఎఫ్ ఏర్పాటు చేశారని దీని ద్వారా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. రెండురోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్‌లో సీడ్స్ సంస్థ వర్క్‌షాపులో సీడ్స్ సంస్థ వ్యవస్థాపకులు ఆర్.చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఐఐటి, తిరుపతి కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణతోపాటు పలు ఎన్‌జిఒలకు చెందిన ప్రముఖులు పాల్గొని మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు నిర్వహణ గురించి సమిష్టిగా చర్చించి సలహాలు, సూచనలు అందజేశారు. త్వరలోనే ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి తాము స్వయంగా వచ్చి పరిశీలించి పనులను నిర్వహించేందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే మేకపాటికి వివరించారు.

## బాధితులకు కాకర్లట్రస్టు ఆర్థిక సహాయం

**సీతారామపురం అక్టోబర్ 14 ప్రభాతవార్త** కాకర్ల ట్రస్టు ఆద్వర్యంలో శనివారం మండలంలోని బసినేనిపల్లి పంచాయితీనందు ఇటీవల అనారోగ్యంతో వీరి పెద్ద ఓబులేసు మృతి చెందిన విషయం, అదే విధంగా మారంరెడ్డిపల్లి గ్రామంలో కలివెల తిరుపతమ్మ దయాలసిస్ సమస్యతో తిరుపతిలో ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. ఈవిషయాలను గ్రా మపెద్దలు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించి ట్రస్టు ప్రతినిధుల ద్వారా కుటుంబాలను పరామర్శించి స్దానిక తెలుగుదేశం పార్టీ నాయకుల ఆద్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మాజీ జడ్‌పిటిసి కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, ట్రస్టుకో ఆర్డినేటర్ సుమన్, ట్రస్టు సభ్యులు తిరుప త య్య, బుజ్జి, కలివెల ఆంటోని, కలి వెలబాబు, కలివెలగురవయ్య, పాల్గొన్నారు.

CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS
CHANGE OF NAME
★I, SYED FAIZAN MOHIUDDIEN S/o Syed Khamuruddin R/o 12-312, Kamsali street Mullumudi Busstand, Nellore-524001 A.P Changed my name to SYED SULTHAN FAIZAN MOHIUDDIEN.
(Ro.No.31024)
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## వైభవంగా దువ్వూరులో గంధమహోత్సవం



**సంగం అక్టోబర్ 14 ప్రభాతవార్త** సమస్త మానవాళికి శాంతిదూత అయిన మొహమ్మద్‌ప్రవక్త సొల్లేల్లాహు అలైహివసల్లెం వారి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగం మండలం దువ్వూరు గ్రామంలోని ఆస్తానా ఏ నూరియాలో హజరత్ అల్‌హాజ్‌షేక్ భాషా సాహెబ్ నూరి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గంధం ఆస్దాన ఏ నూరియాకు చేరుకున్న అనంతరం ముస్లీం మత పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గంధ మహోత్సవాన్ని తిలకించారు. గంధమహోత్సవానికి వచ్చిన భక్తులకు గ్రందం పంచిపెట్టారు. గంధ మహోత్సవం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆస్దాన ఏ నూరియా కమీటి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో మానవ అక్రమ రవాణా నిర్మాలనపై స్వేచ్ఛ కోసం నడక




**కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త** మూమెంట్ ఇండియా వారి సహకారంతో గ్రామజ్యోతి సొసైటీ వారి సౌజన్యంతో కావలి ప్రియదర్శిని మహిళ మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ ఆధ్వర్యంలో శనివారం మానక అక్రమ రవాణా నిర్మూలనపై స్వేచ్ఛ కోసం నడక నిర్వహించారు. కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల నుండి బుడమగుంట రైల్వే గేటు వరకు నిర్వహించిన స్వేచ్ఛ కోసం నడక ర్యాలీకి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న డాక్టర్ కర్నాటి రోహిత్, కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడక, న్యాయం, మానవ గౌరవం కోసం నడిచే నడక అని తెలిపారు. ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తామని తెలిపారు. డాక్టర్ కర్నాటి రోహిత్ మాట్లాడుతూ మహిళలు, సమాజంలో అణగారిన వర్గాల ప్రజలు అక్రమ రవాణాకు గురికాకుండా వెట్టి చాకిరికి, వృత్తుల పేరుతో, విద్య, ఇతర రవాణాల పేరుతో వుండటాన్ని నిర్మూలించడం కొరకు ఇలాంటి చైతన్యవంతమైన క్లిష్ట సందర్భాల కోసం హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 181ని ప్రతి ఒక్కరూ వారి చేతి ఫోన్లు నందు లింక్ చేసుకొని ఇతరులకు సహాయ పడడానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత మానవ అక్రమ రవాణా నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముఖ్యఅతిధుల చేతుల మీదుగా సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ జానకిరాం, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, జమీర్, రఫీ అహ్మద్, బ్రహ్మయ్య, దామా మధుసూదనరావు, రమేష్, టి.సి.మాల్యాద్రినాయుడు, వియయయస్‌ఆర్ మాలి, శారద, లోక్‌సత్తా మాలకొండారెడ్డి, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, జెవివి సభ్యులు సి.శారద, కళ్యాణి, హరనాధ్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం కోసం ఎంపీకి వినతి



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 14, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 17వ డివిజన్‌లోని గీతాంజలి కాలేజీ రోడ్డు ప్రాంతంలో తారు రోడ్డు నిర్మాణం కోసం నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి స్థానికులు వినతిపత్రం అందించారు. నెల్లూరులోని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో 17వ డివిజన్ కార్పొరేటర్ పెనేటి సుధాకర్‌తో కలిసి గీతాంజలి కాలేజీ రోడ్డు ప్రాంతానికి చెందిన పలువురు తమ ప్రాంతానికి అవసరమైన తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎంపీని కోరారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తారు రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్థానిక కార్పొరేటర్ పేనీటి సుధాకర్‌కు సూచించారు. అడిగిన వెంటనే తారు రోడ్డు నిర్మాణానికి అంగీకరించిన పార్లముంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దసరా ఉత్సవాలకు ఆలయాలు సిద్ధం



**కోవూరు, అక్టోబర్14 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానం పాటూరు రోడ్డులోని రాజరాజేశ్వరి దేవస్థానం, రైల్వే ఫీడర్స్ రోడ్డులోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానాలు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధం చేశారు. ఇప్పటికే అన్ని ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించడమే కాకుండా విద్యుద్దీపాల వెలుగులో ప్రత్యేకంగా అలంకరించారు. అక్టోబర్ 15 తేది నుంచి ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

## ఏపీ వైఎస్ఆర్‌టిఎఫ్ కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, అక్టోబరు14 ప్రభాతవార్త-విద్య** ఏపీ వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు శనివారం తూర్పురాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. జిల్లాలో వైఎస్ఆర్ టిఎఫ్ బలోపేతానికి కృషిచేయ్యాలని కోరారు. అనంతరం సభ్యులు ఎమ్మెల్సీని శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంమలో వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు నారాయణరాజు, ప్రధానకార్యదర్శి మునీర్ జాన్, కోశాధికారి సిద్దా యానాదిరెడ్డి, రాష్ట్ర నాయకులు వాసు శివశంకర్‌రెడ్డి , సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జెనెక్స్ విజన్‌లో ప్రాంగణ ఎంపికలకు విశేష స్పందన



**నెల్లూరు, అక్టోబరు14 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక పార్ధసారధినగర్‌లోని జెనెక్స్ విజన్ అకాడమీ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గీతాంజలని పిజీ కళాశాలలో నిర్వహించిన పూల్ క్యాంపస్‌డ్రైవ్(ప్రాంగణ ఎంపికలకు) అభ్యర్ధులనుండి విశేష స్పందన లభించింది. ఈ ప్రాంగణ ఎంపికల్లో హెక్సావేర్ టెక్నాలజీస్ హెచ్‌ఆర్ విజయ్, టాలెంట్ ఆక్యూరేషన్ హెడ్ అజీరాటోనీ లు విద్యార్థులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎన్.వెంగళరెడ్డి, డైరెక్టర్ పి.కొండలరావులు మాట్లాడుతు తాము నిర్వహించిన ఈ ప్రాంగణ ఎంపికల్లో 2020, 2021, 22, 2023 సంవత్సరాల్లో డిగ్రీ పూర్తిచేసుకున్న సుమారు 300మంది విద్యార్థులు పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. వారిలో 82మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావటం సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు ఉద్యోగాల కల్పన కోసం మరిన్ని కంపెనీలతో చర్చించి మరిన్ని ప్రాంగణ ఎంపికలను నిర్వహించను న్నామన్నారు. ఉద్యోగాలకు ఎంపిక కాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని త్వరలోనే మరోసారి ఈ ప్రాంగణ ఎంపికలను నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే ఉద్యోగాలకు ఎంపికైన వారికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజి కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసతేజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే.అనిల్ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ మహిళలను కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటు




**నెల్లూరు, అక్టోబరు14 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా వేదికల మీద మహిళలను కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మాటలను నిరశిస్తూ గునుకుల ఆధ్వర్యంలో జనసేన శ్రేణులు నగరంలోని స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం నుండి ట్రంకురోడ్డు మీదుగా గాంధీబొమ్మ వరకు భారీ ర్యాలని నిర్వహించారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్ లో ధర్నాందోళణ నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇంట్లో ఎవరెవరు ఎనెన్ని పెళ్లిలు చేసుకున్నారో తమకు తెలసునని, ఇతరుల గురించి మాట్లాడే ముందు వారి కుటుంబం గురించి ఆలోచించాల్సి ఉంటుందని హితవు పలికారు. ఇతరుల వ్యక్తిగత విషయాల గురి ంచి మాట్లాడే కు సంస్కారం తమకు తమ అధినేత పవన్‌కళ్యాణ్ నేర్పలేదన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం వృదా చేస్తూ భహిరంగ సభల్లో నీతి మాలిన మాటలు ఎందు కని ప్రశ్నించారు. సామాజిక న్యాయం పేరుతో 26మంది రబ్బర స్టాంపు మంత్రులను తయారుచేసుకుని అనీ శాఖలను తానే పరిపాలిస్తు ప్రజలకు నరకం చూపిస్తున్నారని ఆరోపించారు. కనీసం మంత్రుల పేర్లు కూడా రాష్ట్ర ప్రజలకు సరిగ్గాతెలియవన్నారు. అనవసరపు, అవసరంలేని పధకానలు సంక్షేమాల పేరుతో బటన్‌నొక్కుతూ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారన్ని ఆరోపించారు. బాధ్యత గల ముఖ్యమంత్రిగా ఉండాల్సిన వారు నీతి మాలిన మాటలు మాట్లడటం సరికాదన్నారు. సొంత తల్లిని, తొడబుట్టిన చెల్లిని తరిమేసిన ముఖ్యమంత్రికి తమ అధినేత గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. వెంటనే అతమ అధినేతకు ముఖ్యమంత్రి క్షమాపణలను చెప్పాలని డిమాండ్ చేశారు. పరదాలు లేకుండా జనాల్లోకి వచ్చే దమ్ములేని ముఖ్యమంత్రిని జగన్‌నే చూస్తున్నామని, నియంత పాలన సాగిస్తున్న ఆయనకు ప్రజలు బుద్దిచెప్పేందుకు సిద్దంగా ఉన్నా రన్నారు. అలాగే రాష్ట్ర ప్రయోజనాలదృష్ట్యా తమ అధినేత ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా ఆయనవెంటే ఉంటామని, రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు సైనికుల్లా కష్టడతామని స్పష్టంచేశారు. ప్రజా సంక్షేమం కోసం విలాసవంతమైన జీవితాన్ని విడదాని ప్రజల్లోకి వచ్చిన పవన్‌కళ్యాణ్‌ను అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరమహిళా విభాగం కన్వీనర్ కోలా విజయలక్ష్మీ, ఉపాధ్యక్షులు సుదీర్‌బద్దిపాఊడి, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, హేమచంద్ర యాదవ్, బన్నీ, వర, మౌనేష్, కేశవ, వీరమ హిళలు రుణుకా, హైమావతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులతో తీవ్ర వాగ్వాదం:** ముఖ్యమంత్రి చేసిన దూషణలను వ్యతిరేఖిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మ వద్ద శనివారం నిర్వహించిన ధర్నాందోళణలను పోలీసులు అడ్డుకున్నారు. ప్రజాస్వామ్యయంలో వాక్‌స్వాతంత్రం అందరికి ఉందని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను అడ్డుకోవటం దారుణమని గునుకుల తెలిపారు. పోలీసులు వారిని వారించటంతో తోపులాట సాగింది.

## ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం పొందిన అపోలో వేదమూర్తి




**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** అపోలో స్పెషాలిటీ ఆసుపత్రి యూరాలజిస్ట్ వైద్యుడు పి వేద మూర్తిరెడ్డి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సుతోపాటు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో ప్రతిష్టాత్మకమైన రికార్డులను పొందారని ఆ ఆసుపత్రి మెడికల్ సూపరిం టెండెంట్ శ్రీరామ్‌సతీష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. శ్రీరామ్‌సతీష్ మాట్లాడుతూ ఇవి ఒక అరుదైన రికార్డుల ని ఈ తరుణంలో డాక్టర్ పి వేదమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వేదమూర్తిరెడ్డి మా ట్లాడుతూ2021 ఏడాదిలో 46 ఏళ్ళ రోగికి శరీరంలోని కుడి పక్కన ఊపిరితిత్తులను ఆనుకుని అడ్రినల్ గ్రంధిలో 13 సెంటీమీటర్లు (దాదాపు ఫుట్‌బాల్ ఉన్నంత సైజు) లో మైలోలైపోమో అనే పెద్ద కణితిని ఎలాంటి కోత లేకుండా లాప్రోస్కోపీతో విజయవంతంగా తొలగించడం జరిగిందన్నారు. 13 సెంటీమీటర్ల కణితిని సౌత్ ఇండియాలో ఇప్పటి వరకు లాప్రోస్కోపీ ద్వారా తొలగించడం జరగలేదన్నారు. ఈ విషయం ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు వారికి చేరిందని, వారు ఈ ఎడాది ఆగస్టు 24న పరిశీలించి నిర్ధారణ చేసుకుని, గతవారం తనకు ఆసియా బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు ధృవపత్రంతోపాటు అవార్డును కూడా అందించారని తెలిపారు. ఇదే సర్జరీ విషయంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రతినిధులు కూడా అవార్డును అందించారన్నారు. ఇవి అవార్డులు తనకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన అపోలో యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియచేశారు.

## తక్షణమే బాబుకి మెరుగైన వైద్యాన్ని అందించాలి



నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయించి, జైల్లో పెట్టించడమే కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు సరైనా వైద్యాన్ని అందించకుండా చేస్తున్నాడని తక్షణమే ఆయనకి సరైన వైద్యాన్ని అందించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వైద్య విభాగాధ్యక్షుడు డాక్టర్ జడ్ శివప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకి గత 40 ఏళ్ళుగా యుటిలిగో అనే దీర్ఘకాలక చర్యవ్యాధితో బాధపడుతున్నాడన్నారు. దానివల్ల శరీరంలో రెసిస్టెన్స్ పవర్ తగ్గినప్పుడు వ్యాధి బాధపెడుతుందన్నారు. దానిని నియంత్రణలో ఉంచాలంటే మంచి వాతావరణం, మంచి ఆహారం సమశీతోష్ణ పరిస్థితులు, జీవనశైలిలో మార్పులు లేకుండా, వ్యాయామాలు చేసుకుంటూ, సరైన మందులు వాడుకుంటే ఆ వ్యాధి నియంత్రణలో ఉంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎండవేడిమి ఎక్కువని, ఉక్కపోత, దోమలతో డెంగ్యూ వ్యాధి ఒక ఖైదీ చనిపోవడం జరిగిందన్నారు. పారిశుధ్యానికి దూరంగా ఉన్న జైల్లో అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రబాబుని అలాంటి చోట ఉంచడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సరైన ఆధారాలు లేని కేసును ఆయన మోపి కావాలనే అనారోగ్యపాలు చేస్తున్నారని మండిపడ్డారు. డీహైడ్రేషన్‌తో ఉండి, ఒక నెలలో బరువు తగ్గడం సరికాదని, కుంటి సాకులు చెప్పి జైలు అధికారులు చెప్పడం సరికాదన్నారు. ఒక రోగి గురించి అనేక ఏళ్ళుగా తెలిసిన చంద్రబాబు నియమించుకున్న డాక్టర్ చేత పర్యవేక్షణలో ఉంచాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆయనను అన్ని రకాల సదుపాయాలు ఉన్న ఆసుపత్రికి తరలించాలన్నారు. వెంటనే షుగరు, బీపీ, హార్ట్‌బీట్, లాంటి ఇతరత్రా పరీక్షలు చేసి రాష్ట్ర ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు. వైసీపీ నేతలు ఆయనేమన్నా అత్తారింటికి వచ్చాడంటూ జైల్లో ఉన్న వ్యక్తిని కించపరుచుతూ మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, కాకర్ల తిరుమలనాయుడు, ఊరందూరు సురేంద్రబాబు, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహుని కళ్యాణమహోత్సవం



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు14ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణ మహోత్సవం శనివారంవైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం 4 గంటలకు స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, అనంతరంగోపూజా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆస్ధాన మండపంలో స్వామి వారికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీఅమ్మవార్లతో వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య, మంగళావాయి ద్యా లు, భాజా భజంత్రీల మద్య స్వామి, అమ్మవార్ల కళ్యాణం శాస్త్రో క్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి పల్లకీ సేవ నిర్వహించారు. వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలు, గిరిజనుల సాంప్రదాయ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవవైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకొని పూజలునిర్వహించారు. భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డిపర్యవేక్షించగా, స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రదానార్చకులు రామయ్యా స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, నాగరాజ స్వామి తదితరులు నిర్వహించారు.

## సూపర్ స్పెషాలిటీ వైద్యులతో వైద్యం అందించాలి



**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తక్షణమే సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో వైద్యాన్ని అందించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులురెడ్డి విలేఖరుల సమావేశంలో నుంచే జైళ్ళశాఖ డీఐజీకి ఫోను చేసి చంద్రబాబు ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. చంద్రబాబుకి ప్రత్యేకంగా వైద్యాన్ని అందించాలని సూచించారు. చంద్రబాబు బరువు చూసేందుకు తనను రమ్మంటారా అని అడగగానే డీఐజీ మాటదాటేస్తూ ఫోను కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యంపై పిచ్చి పిచ్చి స్టేట్మెంట్లు ఇస్తే తాట తీస్తానని హెచ్చరించారు. జైలు అధికారులతోపాటు జగన్‌పై తమకు అనుమానం ఉందన్నారు. జైళ్ళశాఖ అధికారి రవికిరణ్ చెపుతున్న మాటలు నమ్మశక్యంగా లేవనే అనుమానాన్ని శ్రీనివాసులురెడ్డి వ్యక్తం చేశారు. సాక్షి పేపర్లో అటెండర్‌గా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డి ఒళ్ళు బలిసి మాట్లాడుతున్నాడని రాబోయే మూడునెలల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అప్పటి వరకు అందరిని గుర్తుపెట్టుకుని మరీ వేటాడుతామన్నారు. సజ్జల, విజయసాయిరెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని వారు ఇప్పుడు మాట్లాడే మాటలకు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందని ఆయన హెచ్చరించారు. చంద్రబాబుని కాపాడేందుకు ప్రజలందరు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయనకు ఏమైనా హాని తలపెట్టాలని ప్రయత్నిస్తే రాష్ట్రం అగ్నిగుండం అయిపోతుందన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, పిట్టి సత్యనాగేశ్వరావు, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, ప్రశాంత్, వెంకటేశ్వర్లునాయుడు, రాంగిరి సుబ్బు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలకు అబ్దుల్‌కలాం దిక్సూచి



**వింజమూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** నేటి తరం శాస్త్రవేత్తలకు మాజీ రాష్ట్రపతి , ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల కలాం దిక్సూచీగా నిలుస్తారని జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణిలు పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని శ్రీవివేకానంద జూనియర్ కళాశాల ఆవరణలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ముందస్తు జయంతి వేడుకలను స్థానిక నివాసి, సాంఘిక సంఘసేవకుడు బయపురెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమిళనాడులోని రామేశ్వరంలో 1931 అక్టోబరు15న అబ్దుల్‌కలాం జన్మించాడన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి విద్యకోసం ఎంతో పరితపించి చిన్న వయసునుండే రాకెట్లు, విమానం లో తిరగాలనే లక్ష్యంతో విద్యనభ్యసించాడన్నారు. తన చింకాల స్వప్నమైన ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసి విమానాల తయారీలో పలు సంస్థల విభాగాల్లో పనిచేసి తన ఆకాశయాన కోరికను తీర్చుకున్నారన్నారు. తన లక్ష్య సాధనలో అనేక విధాలుగా విమర్శలు ఎదుర్కొంటూ ప్రశంసలు పొందుతూ చివరకు తన లక్ష్యాన్ని చేరుకున్నాడన్నారు. ఇతర దేశాల్లో తనకు ఉన్నతి అవకాశం కల్పిస్తామన్నా అబ్దుల్‌కలాం తిరస్కరించి తాను పుట్టిన దేశానికి సేవచేసేందుకు ఒక శాస్త్రవేత్తగా ఎన్నో విప్లవాత్మకమైన ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి దేశం కీర్తి ప్రతిష్టలను చాటి చెప్పారన్నారు. కలలంటే నిద్రపోయేటప్పుడు వచ్చేవి కావని కలలంటే నిద్రలేకుండా చేసేవి నిజమైన కలలని నాడు భావించి జ్ఞానసముపార్జన ఉన్నత లక్ష్యంతో పనిలో నైపుణ్యంతో ఓటమిని అంగీకరించకుండా విజయాలను సొంతం చేసుకోవడం అబ్దుల్‌కలాం లక్ష్యమన్నారు. నేడు విద్యార్థులు కూడా ఆయన అడుగు జాడల్లో నడవాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మద్దూరు గోపాల్‌రెడ్డి, వైఆర్ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బండి రామలింగారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పోతుకోండ అంకమ్మతల్లి శరన్నవరాత్రోత్సవాలు

**వేపినాపి(రాపూరు), అక్టోబరు14ప్రభాతవార్త** భక్తుల కోంగు బంగారంగా వీరాజిల్లుతున్న రాపూరు మండలంలోని వేపినాపి గ్రామ దేవత అయిన శ్రీ శ్రీ శ్రీ పోతుకోండ అంకాళపరమేశ్వరీ మాతాకు ఆదివారం నుండి దశరా శరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వంశపారపర్య ధర్మకర్తలు పాపకన్ను కుటుంబసభ్యులు తెలిపారు. ఇందులో బాగంగా ఆదివారం ఉదయం కళశ స్ధాపన నిర్వహిస్తామన్నారు. 15వ తేది ఆదివారం అమ్మవారికి శ్రీ అంకాళమ్మ అలంకారం, 16వ తేది సోమవారం శ్రీ బాలత్రీపురా సుందరి అలంకారం, 17వ తేది మంగళవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 18వ తేది బుదవారం శ్రీ అన్నపూర్ణ అలంకారం, 19వ తేదిగురువారం శ్రీ లలితా త్రిపురసుందరి అలంకారం, 20వ తేది శుక్రవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం, 21వ తేది శనివారం శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం, 22వ తేది ఆదివారం శ్రీ దుర్గా దేవి అలంకారం, 23వ తేది శనివారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారం, 24వ తేది విజయదశమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరీ అలంకారం నిర్వహించనున్నట్లునిర్వహకులు తెలిపారు శరన్నవరాత్రోత్సవాలలో బాగంగా ప్రతి రోజు మద్యాహ్నం అన్నదానం, సాయంత్రం సామూహిక కుంకుమార్చన, వివిద సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయాన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకోని అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఇరిగేషన్ నిర్వహణలో జగన్‌మోహన్‌రెడ్డి విఫలం: పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇరిగేషన్‌శాఖను పూర్తి స్దాయిలో విస్మరించారని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పల్లిపాళెంలో ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాగునీటి సంఘాల ఎన్నికలు పెట్టకుండా, కాలువలపైన సరియైన నిర్వహణ లేని కారణంగా నీరంతా వృదా చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం మొదటి కారు కూడా వుంటుందా వుండదా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని వైఫల్యాలే అని ఆయన విమర్శించారు. సోమశిలలో కేవలం 20 టిఎంసిలు మాత్రమే సాగునీరు ఉంది. వర్షాలు ఎక్కడ కనబడడం లేదు. సాగునీరు విషయంలో మొదటి హక్కున్న డెల్టా ప్రాంతం కోవూరు నియోజకవర్గం, కోవూరు నియోజకవర్గం ప్రజలకు మొదటి కారుకు సాగునీరు ఇవ్వకుంటే ఆందోళనకు సిద్ధపడుతామని హెచ్చరించారు. ఈ ప్రాంతం అంతా మా తండ్రి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హయాంలోనే అభివృద్ధి చెందిందని అన్నారు. వైసిపి హయాంలో ఏ గ్రామంలో చిటికెడంత అభివృద్ధి కూడా జరగలేదని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డిది అంతా కక్షదోరణి అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ్ని కూడా కక్షతోనే జైలులో పెట్టారని విమర్శించారు. నేను రైతు బాంధవుడను అని చెప్పుకునే జగన్‌మోహన్‌రెడ్డికి నీటి యాజమాన్యం గురించి తెలుసా అని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన మొత్తం బటన్‌నొక్కడం తప్ప మరొకటి లేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో అధికారపార్టీ ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బత్తల హరికృష్ణ, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, వల్లూరు శ్రీనివాసులు, బాబుల్‌రెడ్డి, దామరమడుగు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.